www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 23 | డిసెంబర్ | 2025
పేజీలు : 8


## విజయవంతంగా మాక్‌డ్రిల్ నిర్వహణ



-బొక్కలగడ్డ ప్రాంతంలో మాక్‌డ్రిల్‌ను పరిశీలించిన కలెక్టర్

2లో

# అప్పుల ఊబిలో అన్నదాత..!




### -కష్ట నష్టాల్లో సాగు
### -నేడు రైతు దినోత్సవం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** వ్యవసాయం జూదంగా మారింది. ఏ పంట పండుతుందో ఏ వ్యవసాయ ఉత్పత్తికి గిట్టుబాటు ధర లభిస్తుందో అర్థం కాని దయనీయ స్థితి. పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడులు గిట్టుబాటు కాని ధరల నేపథ్యంలో అన్నదాత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. వ్యవసాయానికి చేయూతనివ్వడమన్నది కేవలం మాటలకు, కాగితాలకే పరిమితమవుతుంది. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయ రంగ పరిస్థితి పై మరోమారు పాలక వర్గాలు ఆలోచన చేయాల్సిన సమయమిది. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు చౌదరి చరణ్‌సింగ్ పుట్టిన రోజు డిసెంబర్ 23ను జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించారు. రైతు దినోత్సవం సందర్భంగా పాలకులు సాగుకు సంబంధించి వరాలు కురిపించడం ఆ తర్వాత వాటి గురించి పట్టించుకోకపోవడం అలవాటుగా మారింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా వ్యవసాయం ఉండడంతో పాటు నూటికి 70 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవించే వారు. పెరిగిన పారిశ్రామికరణ, ఇతరత్రా కారణాలతో ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వ్యవసాయ రంగ వాటా క్రమేపి తగ్గుతూ వచ్చింది. ముఖ్యంగా రెండు దశాబ్దాల నుంచి కలిసి రాని ప్రకృతి, సహకరించని పాలకుల మధ్య రైతులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మోడీ ప్రభుత్వం గతంలో ఉన్న వ్యవసాయ సబ్సిడీలను క్రమేపి ఎత్తివేసింది.

మిగతా 2లో..

## అభివృద్ధే శ్వాసగా పనిచేయండి

సిపిఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు



2లో

## ప్రజలకు అందించే సేవలే శాశ్వతం

- పారదర్శకమైన పాలన అందించి ప్రజల మెప్పు పొందాలి
- బాధ్యతాయుతమైన పాలన అందిస్తే చక్కటి గుర్తింపు
- పంచాయితీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో కూనంనేని



2లో

## గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం

2లో

## డబ్బుతో కమ్యూనిస్టులను కొనలేరు..



- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- గూడూరుపాడులో ఘనంగా సర్పంచ్ గెలుపు విజయోత్సవ సభ
- బిఆర్ఎస్ నుంచి నాలుగు కుటుంబాలు సిపిఐలో చేరిక

2లో

# అప్పుల ఊబిలో అన్నదాత..!

(మొదటిపేజీ తరువాయి)

అదే సమయంలో రసాయనిక ఎరువుల ధర నియంత్రణలో వైఫల్యం చెందింది. పెరిగిన డీజిల్ ధరలు, ట్రాక్టర్లు, ఇతర యంత్రాల ధరల పెరుగుదల వెరసి వ్యవసాయంలో పెట్టుబడి విపరీతంగా పెరిగింది. అదే సమయంలో ఉత్పత్తి కనిష్ట స్థాయికి పడిపోయింది. ఇందులో వాణిజ్య పంటలు, ఆహార పంటలు, ఉద్యానవన పంటలు అనే తేడా లేకుండా మొత్తంగా అన్ని పంటల ఉత్పత్తి తగ్గిపోవడంతో పెట్టుబడి పెరిగి ఆదాయం తగ్గింది. ఉత్పత్తి తగ్గడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు. కొన్ని పంటలకు సంబంధించి మద్దతు ధర నిర్ణయించడంలోనే ప్రభుత్వ ఉదాసీనత బహిర్గతమైంది. పత్తికి సంబంధించి రూ. 7,710 ఉండగా వాస్తవ పరిస్థితులను బట్టి పెట్టుబడి ఆధారంగా లెక్కిస్తూ 10వేల పైచిలుకు అమ్మితే తప్ప గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు. మిర్చి ధరల్లో ఉన్న హెచ్చుతగ్గులు రైతులను ఆర్థికంగా పతనం చేస్తున్నాయి. ఒక ఏడాది క్వింటా రూ. 20వేలకు విక్రయిస్తే ఆ తర్వాత రూ.10వేల నుంచి రూ.15వేల కు మించి కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోయారు. లాభం లేకపోయినా నష్టం రాదన్న భావనలో వరి సాగు ఉండేది. కాని ఈ ఏడాది వరి సాగు కూడా అంతగా గిట్టుబాటు కాలేదని రైతులు వాపోతున్నారు. ఉద్యానవన పంటల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. ప్రకృతిని శాసించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది. కార్పోరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయలను సబ్సిడీలను ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి మాత్రం ఉన్న సబ్సిడీలను ఎత్తివేసే పనిలో ఉంది. క్రమంగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పోరేటర్లకు కట్టబెట్టాలన్నది ప్రభుత్వ ఆలోచనగా ఉందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోవడంతో మొత్తంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. వ్యవసాయ రంగం నుంచి ప్రతి యేటా లక్షలాది కుటుంబాలు వైదొలుగుతున్నాయి. ప్రత్యామ్నాయ రంగాల వైపు పయనిస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న నానుడిని నిజం చేస్తూ వ్యవసాయ రంగ పురోభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే భారత దేశ ఆర్థిక వ్యవస్థ సరికొత్త సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుంది.

# ప్రజలకు అందించే సేవలే శాశ్వతం





ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందించే సేవలు, చేసిన అభివృద్ధే శాశ్వతం అని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామ పంచాయితీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యాతిధిగా హాజరై శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన పాలక వర్గం ఆ నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా పనిచేయాలన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలన్నారు. గ్రామంలో సామాజిక సమతుల్యత ఐఖ్యతను కాపాడుకోవడం పాలకవర్గం బాధ్యత అని పేర్కొన్నారు. మౌళిక వసతుల కల్పనకు, పారిశుధ్య, తాగునీటి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో పనిచేస్తేనే ప్రజాప్రతినిధులకు శాశ్వత గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా చూడటంలో పాలకవర్గం క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సర్పంచ్ భూక్యా శాంతిశ్రీ, ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళీ, నూతన వార్డు సభ్యులు, ఎంపిడిఓ సుభాషిని, తహశిల్దార్ కృష్ణ, స్థానికులు, అధికారులు పాన్నారు.

# డబ్బుతో కమ్యూనిస్టులను కొనలేరు..





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : డబ్బుతో కమ్యూనిస్టులను కొనలేరని, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మంరూరల్ మండలంలోని గూడూరుపాడు గ్రామంలో సర్పంచ్ గెలుపు విజయోత్సవసభను బండి మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా పుచ్చకాయల శ్రీదేవికమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఉప సర్పంచ్‌గా బట్టు సుభద్ర, వార్డు మెంబర్లుగా జూకంటి పుష్పవతి, ఎలటూరి నాగమణి, తరుణం అరుణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...కుల,మతాలకతీతంగా ప్రజల పక్షాన సిపిఐ పార్టీ ఎనలేని సేవలందిస్తుందన్నారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధిలో చేసిన కృషి ఎనలేనిదన్నారు. అందుకనుగుణంగానే ఇక్కడి ప్రజలు ఎర్రజెండాకు అండగా నిలుస్తున్న తీరే తార్కానంగా పేర్కొన్నారు. కానీ రాజకీయ ఊసరవెల్లులు డబ్బు రాజకీయాలు చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. అటువంటి కుటిల రాజకీయాలు ఇక్కడ సాధ్యపడవన్నారు. కమ్యూనిస్టులకు పోరాటాలు కొత్తేమీ కాదన్నారు. నిఖార్సైన కమ్యూనిస్టులకు నెలవైన గూడూరుపాడులో ఎర్రజెండా రెపరెపలను ఆపలేరన్నారు. అనంతరం సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి కమలాకర్ ఆధ్వర్యంలో నాలుగు కుటుంబాలు బిఆర్ఎస్‌ను వీడి సిపిఐలో చేరాయి. వీరికి దండి సురేష్ జెండాను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఇదిలా ఉండగా ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు ఖమ్మం రూరల్ మండల సిపిఐ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవికమలాకర్‌కు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుక ఎర్రజెండాల రెపరెపలతో జై సిపిఐ నినాదాలతో అంబరాన్నంటిన టపాసుల సప్పులతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్,మండల సమితి సభ్యుడు దండి రంగారావు, మాజీ సర్పంచ్ బండి ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ చందనబోయిన రామారావు, సిపిఐ గ్రామ నాయకులు కుర్రి అచ్చయ్య, బండి నరేష్, మారుతి నరేష్, దాసరి పున్నయ్య, బండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మాక్‌డ్రిల్ నిర్వహణ

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం బొక్కలగడ్డ వద్ద జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన వరద ప్రమాదాల మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మంలో మున్నేరు నదికి భారీ వరదలు గత రెండేళ్లుగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్‌డిఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విపత్తుల నిర్వహణపై మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, ఎటువంటి సామగ్రి సమకూర్చుకోవాలి వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని మాక్‌డ్రిల్ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మున్నేరుకు వరదలు వచ్చినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు చేపట్టామని, 2026 జూన్ లోపు మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రి వద్ద వరదలలో ఎవరైనా చిక్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రికి ఎలా తరలించాలి అనే దానిపై కూడా మాక్‌డ్రిల్ చేపట్టామన్నారు. వరదల కారణంగా బొక్కలగడ్డ ప్రాంతం ముంపుకు గురవుతుందని సమాచారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూము, సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అలర్ట్ చేస్తూ స్థానికంగా ఉన్న ఆపద మిత్ర వాలంటీర్లను అప్రమత్తం చేసి స్థానిక ప్రజలను రాంలీల ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ఈ మాక్‌డ్రిల్‌ను జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్‌బాల్ , సంబంధిత అధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అడిషనల్ డిసిపి ప్రసాదరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే శ్వాసగా పనిచేయండి



ప్రజాపక్షం/చింతకాని : అభివృద్ధే శ్వాసగా పనిచేస్తే ..ప్రజలే తరతరాలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం చింతకాని మండలం బస్వాపురం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారాణికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత గ్రామ పత్యేకాధికారిణి మానస నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాసాల మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో పువ్వాడ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుంచి బస్వాపురం సిపిఐ కంచుకోట అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశానని దాంతో ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికీ తనను ఆదరిస్తారన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని బస్వాపురం గత ఇరవై ఏళ్లుగా సిపిఐ గెలుస్తోందని తిరిగి మరలా ఐదవసారీ సిపిఐ గెలవడం అభినందనీయమన్నారు. రాజకీయలకతీతంగా అభివృద్ధి చేసి ప్రజలతో మమేకం అవ్వాలని నూతన పాలకమండలికి సూచించారు. కేక్ కట్ చేసి నూతన పాలకమండలికి తినిపించారు. అనంతరం గ్రామస్థులు పువ్వాడను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపుడి రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్‌రావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నూతన సర్పంచ్ ఆవుల నర్సింహారావు, మాజీ ఎంపీపీ కన్నెబోయిన విజయమ్మ, మాజీ సర్పంచ్‌లు రాసాల సాంబలక్ష్మి ,బొడ్డు సుగుణమ్మ కొండలరావు, ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు, వార్డు సభ్యులు, సిపిఐ శాఖ కార్యదర్శి బద్దల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : గ్రామ అభివృద్ధిలో సర్పంచులు,ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యుల పాత్ర అంతంత కీలకమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బావ హేమంతరావు అన్నారు. సోమవారం మండల లోని ముఠాపురం గ్రామంలో సర్పంచ్ ప్రమాణస్వీకారంలో అయన మాట్లాడారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ ప్రజల మనసును గెలవాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి చేయాలని తెలిపారు. అనంతరం వారికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బాగం నరసింహ రావు, రావెల్లా కృష్ణారావు తదితరులు ఉన్నారు. భైరవునిపల్లి గ్రామంలో జరిగిన పంచాయతీ పాలక వర్గ ల ప్రమాణ స్వీకారం లో భైరవునిపల్లి సిపిఐ నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామసేష్ తో పాటు పాలక వర్గ సభ్యులకు గ్రామ సిపిఐ శాఖా ఆధ్వర్యంలో శాలువల కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, సహాయ కార్యదర్శులు భద్రజి వేంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు గొల్ల శ్రీనివాస్ రావు, మరికంటి రమేష్,నూక చిన్న నాగయ్య, గండు సైదులు,మల్లెబోయిన శ్రీనివాస్ రావు,పొలంపల్లి వెంకట పిచ్చాయ్య, కనకబండి రామయ్య, చిలివేరు రేణుబాబు, ముత్యాలవేంకటేశ్వరరావు,బోమ్మ అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ధృవపత్రాలపై సమగ్ర విచారణ జరిపించాలి

## -ఏఐవైఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం ప్రధాన ఆసుపత్రి కేంద్రంగా వెలువడిన నకిలీ ధృవపత్రాలకు సంబంధించి సమగ్ర విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో అనర్హులైన అనేక మందికి నకిలీ ధృవపత్రాలను జారీ చేశారని లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేశారని ఆయన ఆరోపించారు. అఖిల భారత యువజన సమాఖ్య నగర సమితి సమావేశం సోమవారం సిపిఐ కార్యాలయంలో మద్దోజు శ్రవణ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఓ ముఠా అనేక మంది నుంచి భారీగా వసూళ్లు చేసిందని ఖమ్మం ప్రధాన ఆసుపత్రిలోని కొంత మంది ఉద్యోగులతో కుమ్మక్కై నకిలీ ధృవపత్రాలను జారీ చేశారని రామకృష్ణ తెలిపారు. ఒక ఖమ్మం జిల్లాలోనే రెండువేల మంది అనర్హులు పింఛన్ పొందుతున్నారని ఆయన తెలిపారు. అన్ని అవయవాలు సక్రమంగా ఉండి అన్ని పనులు చేస్తున్న వారికి 50 నుంచి 80 శాతం వరకు అంగ వైకల్యం ఉన్నట్లు ఎలా ధృవీకరించారని రామకృష్ణ ప్రశ్నించారు. ఉన్నతాధికారులు జిల్లాకు చెందిన మంత్రులు ఈ విషయంపై స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా అనేక ఏళ్లుగా పింఛన్ పొందుతున్న వారి నుంచి డబ్బులు రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రామకృష్ణ సూచించారు. అధికార యంత్రాంగం సరైన రీతిలో స్పందించకపోతే అఖిల భారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మామిడాల కిరణ్ పాల్గొన్నారు.

# కొణిజర్ల మండలంలో సర్పంచులుగా ప్రమాణ స్వీకారం





**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండలంలోని 27 గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లు సోమవారం ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు. మండల పరిదిలోని తనికెళ్లలో సిపిఐ అభ్యర్థినిగా పోటీచేసి మెజారిటీతో గెలిచిన సర్పంచ్ అభ్యర్థిని గడల కళావతి ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. ఆమెతోపాటు 14 వార్డుల్లో గెలుపొందిన వార్డుమెంబర్లు ఉపసర్పంచ్‌కూడా ప్రమాణస్వీకారం చేశారు. నాడు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటంలో ప్రాణాలకు తెగించి తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటంలో తుపాకి చేతబట్టి దళంలో పనిచేసిన గడల సీతారామయ్య వారసురాలిగా కోడలు తనికెళ్ల సర్పంచ్‌గా గెలుపొందడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రమాణస్వీకారం కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గడల సీతారామయ్య, చల్లా మోహన్‌రావు, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, టిడిపి, బిజేపి, జనసేన పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో కొలువు దీరిన నూతన పాలకవర్గం



**ప్రజాపక్షం/పెనుబల్లిః** పెనుబల్లి మండలంలో ని 32 పంచాయతీలలో పాలకవర్గం కొలువు తీరింది. పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, వార్డు మెంబర్లు చేత సోమవారం పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు. పెనుబల్లి బానోతు పాప, వియం బంజర్ భూక్య ప్రసాద్, బయ్యానగూడెం దొంతు సత్యవతి, గంగదేవిపాడు మాలోతు రాధాకృష్ణ, అడవి మల్లెల మందడపు లీలావతి, పాతకారాయగూడెం వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కే ఎం బంజర్ కొంగల రాంబాబు, ఎడ్ల బంజర్ రాజని రాంబాబు, మండాలపాడు గాయం రమేష్, భవనపాలెం పద్దం కృష్ణకుమారి, పార్థసారధి పురం మీడియం ఆదినారాయణ, లింగగూడెం బద్దం రత్నకుమారి, కరాలపాడు కన్నే కంటి తేజశ్రీ, చింతగూడెం గూడూరు భవాని, తెలగారం కొప్పుల రామరాజు, బ్రహ్మలకుంట బానోతు తులసమ్మ, తాళ్లపెంట నారపోగు శారద, కీసర శ్రీ శైలజ, కుప్పెనకుంట్ల నారుమళ్ళ వెంకటేశ్వరరావు, పాత కుప్పెనకుంట్ల కొప్పుల రమాదేవి, లంకపల్లి మాచినేని రాజా చంద్రశేఖర్, రామచంద్రపురం షేక్ రిజ్వానా కరిముల్లా, ఏరుగట్ల వైగ్గేర శిరీష, రామచంద్రరావు బంజారా గుగ్గులోతు హైమావతి, తుమ్మలపల్లి అంబోజు బుడ్డయ్య, గణేష్ పాడు పులిపాక మంగ, కె డబ్ల్యు చోడవరం కనితి చంద్రావతి, సూరయ్య బంజర తండా ఇస్లావత్ వీరన్న, పాత అగ్రహారం మూడే కాంతమ్మ, కొత్త లంకపల్లి లు వారి వార్డు మెంబర్లు, ఉప సర్పంచులు రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి పంచాయతీ పాలకవర్గ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు గ్రామాలను అభివృద్ధి చేసి ప్రజా సమస్యల పరిష్కారం చూపాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైరా మండలంలో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు









**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలంలో సోమవారం నూతన సర్పంచ్‌లు ప్రమాణస్వీకారం జరిగింది. ఈ ప్రమాణస్వీకారంలో ఆయా గ్రామపంచాయిాల సర్పంచ్‌ల బంధువులు, పలు రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పాల్గొన్నారు. సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్టేజిపినపాక సర్పంచ్ తుమ్మలపల్లి కృష్ణారావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌రెడ్డి, విప్పలమడక సర్పంచ్ మేడా హేమ చక్రపాణి, లింగన్నపాలెం సర్పంచ్ చెంగల పరశురాం, గరికపాడు సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి, దాచాపురం సర్పంచ్ గూడూరి వెంకట్రావమ్మ, గన్నవరం సర్పంచ్, గోవిందాపురం సర్పంచ్ రంగిశెట్టి కళావతి, తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని, కొండకొడిమ సర్పంచ్ జెర్రిపోతుల వినోద్, ఖానాపురం సర్పంచ్, రెబ్బవరం సర్పంచ్ వేల్పుల జ్యోతి, వల్లాపురం సర్పంచ్ మన్నెం హనుమంతరావు, కొష్టాల సర్పంచ్ మంచాల విజయలక్ష్మి, పాలడుగు సర్పంచ్ గద్దల నర్సింహారావు, గొల్లపూడి సర్పంచ్ మేదూరి రామారావు, గొల్లెనపాడు సర్పంచ్ ఆళ్ల వెంకట్రావు, అష్ణగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, లక్ష్మీ పురం సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు, ముసలిమడుగు సర్పంచ్‌గా తడికమళ్ల నాగార్జున్ ప్రమాణస్వీకారం అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలో సిపిఐకి రెండు పంచాయతీలు ఏకగ్రీవం కాగా 19 పంచాయతీలలో ఎన్నికలు జరిగాయి. ఈ మేరకు సోమవారం 21పంచాయతీలలో సర్పంచ్‌లు ప్రమాణస్వీకారం చేశారు. గూడూరుపాడులో సర్పంచ్ పుచ్చకాయల కమలాకర్ శ్రీదేవి, పల్లెగూడెంలో చుండూరి సృజన, దారేడులో వెంకటేశ్వర్లు, ఎంవీ,పాలెంలో వేగినాటి విజయ్, మంగళగూడెంలో మేకల సత్యనారాయణ, ఆరెంపులలో బండి సతీష్, తీర్థాలలో భూక్య శైలజ, గోళ్లపాడులో గుండు శ్రావణి, పోలేపల్లిలో బత్తిని మహేష్, కామంచికల్‌లో బొప్పి ప్రభాకర్, కాచిరాజుగూడెంలో హరినాయక్, తనగంపాడులో అశ్విని, కస్నాతండలో పాప, పొన్నెకల్లులో కోటి శ్రీను, చింతపల్లిలో ఆరెంపుల మరియమ్మ, ఆరెకోడులో ఆరెంపుల రమాదేవి, ఆరెకోడుతండలో మంగమ్మ, కొండాపురంలో దాసరి పద్మ, తల్లంపాడులో అంబేద్కర్‌లు బాధ్యతలు చేపట్టారు. అలాగే వారితో పాటు ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేశారు. ఈ వేడుకలలో అక్కడి ఆయా పార్టీల నాయకులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కి వినతి



**ప్రజాపక్షం/పెనుబల్లిః** ఎన్డీయే ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ పథకాన్ని పేరును మార్పు చేయాలని ఆలోచనలో ఉన్నది. అట్టి ఆలోచనని విరమించుకోవాలని మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరును తొలగించవద్దని సోమవారం పెనుబల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పసుమర్తి విశ్వనాథ్, మిట్టపల్లి కిరణ్ కుమార్,ఆచంట శ్రీనివాసరావు, నాగుబండి ప్రభాకర్ రావు, చిట్లూరి సత్యనారాయణ, ఆచంటి పుల్లారావు,మిట్టపల్లి నరేంద్ర కుమార్,చిట్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలోనే సొంతింటి కల నెరవేరింది



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** పేదల సొంతింటి కలను నిజం చేసింది ఇందిరమ్మ ప్రభుత్వమన్నారు ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి. సోమవారం పట్టణంలోని 22వ వార్డులో మునారి అనిత నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై, గృహప్రవేశం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు,చల్లగుళ్ళ కృష్ణయ్య,కమల్ పాషా, డిఎస్ చారి,ఇమామ్, మానుకోట ప్రసాద్, అనిల్, జమలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మంచి పరిపాలన అందించాలి



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలంలో సోమవారం జరిగిన నూతన స్పంచ్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. తాటిపూడి, కొష్టాల, కొండకొడిమ, విప్పలమడక, గొల్లపూడి, లక్ష్మీ పురం, ముసలిమడుగు, స్టేజిపినపాక, లింగన్నపాలెం గ్రామ సర్పంచ్‌ల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ వారికి శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పానలలో ప్రజలకు మెరుగైన ఏవలు అందించి అభివృద్ధి పథంలో ముందుంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ, మచ్చా బుజ్జి, దార్న రాజశేఖర్, కట్ల సంతోస్, మిట్టపల్లి నాగి, కట్ల నాగరాజు, మల్లు రామకృష్ణ, బందారు తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రంజక పాలనను అందించాలి

## - శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావ్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజా రంజక పాలను అందించాలని శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు అన్నారు. సోమవారం ఖమ్మంరూరల్ మండలం ఆరెంపుల సర్పంచ్ బండి సతీష్‌ను కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు, గ్రామానికి సేవ చేసే అవకాశం రావడం ఎంతో అదృష్టం అన్నారు. రాజ్యాంగ బద్ధమైన ఓట్లతో వచ్చిన తమ పదవులకు వన్నే తెచ్చేల పనితీరు ఉండాలని ఆకాంక్షించారు. రాజకీయలలో ఉన్న తారతమ్యాలను కలపుకుపోతూ గ్రామాలను అభివృద్ధికి పథంలో నడిపించాలన్నారు. అలాగే ఎస్ఆర్ (శివరవితేజ) కన్స్ట్రక్షన్స్ అధినేత మన్నేటి నాగేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండి జగదీష్, కాంగ్రెస్ నాయకులు చింతమళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన పంచాయతీ పాలక వర్గాలు

### -సర్పంచ్‌లు బాధ్యతల స్వీకరణ






**ప్రజాపక్షం/రఘునాథపాలెం** :గ్రామ పంచాయతీల్లో నూతన పాలక వర్గాలు కొలువు దీరాయి. గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు నూతన పాలక వర్గ సభ్యులచే సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. మండలంలో ఈనెల 11న గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ తరుపున సర్పంచ్‌గా పోటీ చేసిన 26 మంది అభ్యర్థులు విజయం సాధించగా 11 మంది బిఆర్ఎస్ తరుపున పోటీ చేసిన అభ్యర్థులు గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకార అనంతరం బాధ్యతలు స్వీకరించారు. రఘునాథపాలెం సర్పంచ్‌గా గాజుల కృష్ణారావు, రేగులచలక సర్పంచ్‌గా యండపల్లి రమాదేవి, వి. వెంకటాయపాలెం సర్పంచ్‌గా కాపా ఆదినారాయణ, వేపకుంట్ల సర్పంచ్‌గా పి. రమాదేవి రాజా, చింతగుర్తి సర్పంచ్‌గా తమ్మిని ప్రియాంక, గణేశ్వరం సర్పంచ్‌గా భూక్యా నాగేశ్వరరావు, పంగిడి సర్పంచ్‌గా భూక్యా స్వాతి, జింకల తండా సర్పంచ్‌గా దరావత్ సుగుణ, పరికలబోడు తండా సర్పంచ్‌గా తేజావత్ శిరీష, బావోజీతండా సర్పంచ్‌గా దరావత్ మంగ్లీ, హర్యా తండా సర్పంచ్‌గా బానోత్ స్వాతి, పుటానితండా సర్పంచ్‌గా మూడు చిన్న, సూర్యతండా సర్పంచ్‌గా బానోత్ సక్రియ, రజబ్‌అలీనగర్ సర్పంచ్‌గా బానోత్ ధర్మి, దొనబండ సర్పంచ్ తేజావత్ నవీన్, కొర్లబోడు తండా సర్పంచ్ భూక్యా చిన్నయ్య, చిమ్మపుడి సర్పంచ్‌గా కోటేరు నర్సిరెడ్డి, విఆర్ బంజర సర్పంచ్‌గా భూక్యా రమణ, పాపటపల్లి సర్పంచ్‌గా ఉయ్యూరు ద్రాక్షవతి, కోయచలక సర్పంచ్‌గా బలుసుపాటి శేషయ్య, ఈర్లపుడి సర్పంచ్‌గా కేలోత్ గీత, చెరువుకొమ్ముతండా సర్పంచ్‌గా భూక్యా బాషా, పువ్వాడ నగర్ సర్పంచ్‌గా సిద్దిఖ్, బూడిదంపాడు సర్పంచ్‌గా కూరపాటి విజయకుమారి, బద్యాతండా సర్పంచ్‌గా నునావత్ పెంట్యా, రాంక్యాతండా సర్పంచ్‌గా తేజావత్ మూర్తి, కెవి బంజర సర్పంచ్‌గా భూక్యా సరిత, ఎన్‌వి బంజర సర్పంచ్‌గా జర్పుల సౌందర్య, మూలగూడెం సర్పంచ్‌గా జర్పుల రవీందర్, లచ్చిరాంతండా సర్పంచ్‌గా మాలోత్ సుశీల, జికె బంజర సర్పంచ్‌గా మాలోత్ జ్యోతి, శివాయిగూడెం సర్పంచ్‌గా బానోత్ సునీత, మంచుకొండ సర్పంచ్‌గా తేజావత్ శంకర్, కోటపాడు సర్పంచ్‌గా కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, మంగ్యాతండా సర్పంచ్‌గా మాలోత్ భార్గవి, రాములుతండా సర్పంచ్‌గా బానోత్ వెంకట్రామ్, మల్లెపల్లి సర్పంచ్‌గా తేజావత్ బద్రి బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగంధర్, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఏఎంసి మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్‌చౌదరి తదితరులు పలు గ్రామాల్లో పర్యటించి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్‌లను, పాలక వర్గాలను అభినందించారు. డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మంత్రి పిఏ సిహెచ్ రవికిరణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరు నాయక్ తదితరులు పలు గ్రామాల్లో పర్యటించి సర్పంచ్‌లను, పాలక వర్గ సభ్యులను అభినందించారు. నూతనంగా కొలువు దీరిన పాలక వర్గాలను గ్రామస్తులు, పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### -ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు పండ్లు సరఫరా చేసే సరఫరాదారులు పాత రేట్లు తమపై బాగా భారం పడుతుందని ధరలు పెంచి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. కొణిజర్ల మండలం బొట్లకుంటకు చెందిన రైతులు గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు పక్కన చెరువు వరద పంట పొలాలపై వస్తుందని ఆ సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు. మున్నేరు నది పరివాహక ప్రాంత ప్రజలు రంగనాయకుల గుట్ట వద్ద మున్నేరు నదిపై ఉన్న చెక్‌డ్యాంను తొలగించాలని, ప్రకాష్ నగర్ వద్ద ఉన్న చెక్ డ్యాం ఎత్తు తగ్గించాలని దరఖాస్తు చేశారు. సత్తుపల్లి మండలం కొమ్మేపల్లికి చెందిన గుర్రాల తేజోరమ్మ తనకు పునరావాసం చట్టం క్రింద సర్వే నెం. 175 నందు ప్లాట్ నెం. 191 కేటాయించారని అక్కడ ఒక్క దానినే ఉండటానికి భయమేస్తుందని సమీపంలో మద్యం షాపు ఉండటం వల్ల రాత్రి బాగా ఇబ్బంది అవుతుందని తనకు మరో ప్లాట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఖమ్మం జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ తరుపున కూసుమంచి గ్రామం నందు రైతులకు ఎరువులు సరఫరా చేయుటకు మార్క్‌ఫెడ్ పంపే జాబితాలో తమ పేరును పంపాలని కోరుతూ దరఖాస్తు చేశారు. సంబంధిత దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ సత్వర చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షారైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన చిన్నబ్బాయి

### - విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న సండ్ర




**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా నారాయణపురం గ్రామంలో రామాలయంలో పూజలు నిర్వహించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) పూజ అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీకి ముఖ్యఅతిధిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరయ్యారు. నారాయణపురం నుంచి తల్లాడ వరకు అన్ని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీకి ప్రమాణ స్వీకారానికి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్స్ అందరూ హాజరయ్యారు. తల్లాడ ఇఓ కృష్ణారావు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారంచేయించారు. ఈ సందర్భంగా తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లాడ నారాయణపురం గ్రామ ప్రజలు ఓటు ద్వారా నాకు ఇచ్చిన తీర్పు నా జీవితాంతం మీకు రుణపడి ఉంటానని ఎన్నికల ముందు కొంతమంది నాయకులు నీకు దమ్ముంటే గెలిచి చూపించు అన్నారని, ప్రజలు నాకు ఇచ్చిన తీర్పు అది



ఈ రోజు నిజమైందన్నారు. తల్లాడని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని, గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రల ఆశీస్సులతో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు తీసుకుని వచ్చి నా శక్తి మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపా. ఈ కార్యక్రమంలో ఉపస్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్ టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, శ్రీనివాస రాజు, నాయకులు దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి వెంకటయ్య, రాయల తిరులమయ్య, వేమిరెడ్డి చిన్నకృష్ణారెడ్డి, రామయ్య, మొక్క కృష్ణార్జున్, కొమ్మినేని రామయ్య, షేక్.కామల్, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బ్లూమింగ్ మైండ్స్ 15వ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ పి. అశోక్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు అంతర్జాతీయ అంతర్జాతీయ టెన్నీస్ క్రిడాకారిణి, యంగెస్ట్ పిహెచ్‌డి హోల్డర్ నైనా జైస్వాల్ లు హాజరుకానున్నారు. అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్యజైని, 11వ బెటాలియన్ ఎన్‌సిసి కల్నల్ ఎస్‌కె భద్ర, ఏవో కల్నల్ నవీన్ యాదవ్, ప్రత్యేక అతిథులుగా ప్రముఖ వైద్యులు రాధిక రాణి కందుల, గౌతమ్ యాలముడి, పాఠశాల ఛైర్మన్ భీమిరెడ్డి సత్యనారయణరెడ్డి హాజరవుతారని తెలిపారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి వార్షికోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాల నందు గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గణితశాస్త్ర దినోత్సవ సందర్భంగా శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల మేధాస్సుకు పదునుపెట్టే అనేక గణిత సమస్యల గురించి వివరించారు. మ్యాథ్స్ ఎక్స్‌పో, ప్రత్యేక మ్యాథ్స్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి. అశోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మైనారిటీ గురుకుల కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఖమ్మంలో జరిగిన జోష్ జిల్లా స్థాయి క్రీడలో కళాశాల విద్యార్థులు 20కు పైగా బహుమతులు గెలుపొందగా విజేతలను అబినందించి వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/చింతకాని :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన సామినేని పార్వతమ్మకు రూ.37,500/, ఆడపు నాగమణికి రూ.28,000/, మడిపల్లి సంధ్యారాణికి రూ.23,500/ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబిక లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అంబిక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుందిని అన్నారు.తమకు చెక్కులు మంజూరీకి కృషిచేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రాంప్రసాద్, ఉపసర్పంచ్ బందం కృష్ణప్రసాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి ప్రమాణస్వీకారానికి తరలిన కూటమి నేతలు

### -పూజలు చేసిన శెట్టిపల్లి దంపతులు -పలువురు శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం సిరిపురం కెజి సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి కూటమి నేతలు భారీగా తరలివెళ్లారు. ప్రమాణస్వీకారానికి ముందు గ్రామంలోని ఆలయంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, శాంతి దంపతులు కుటుంబ సభ్యులతో, కూటమి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం ర్యాలీగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లిన శెట్టిపల్లి శ్రీనివాసరావు, మండల పరిషత్ అధికారి సక్రియ నూతన సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావుకు కూటమి నేతలు కట్టా కృష్ణార్జున్‌రావు, మోరంపూడి బాబు, కామినేని శ్రీనివాసరావు, వనమా విశ్వేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, మోరంపూడి మధు, మట్టూరి కృష్ణారావు, బాణాల వెంకటేశ్వర్లు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నూకల వాసు, ఏదునూరు శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు, పారుపల్లి నాగం, అప్పం సురేష్, గోరంట్ల చందు, నారపు కిరణ్, విలాసాగరం నరేష్, నల్గొండ నాని, కారుకొండ బోసు, మదుపల్లి కృష్ణ, బొడ్డు రామకృష్ణ, యంద్రాతి గోపాలరావు, పలువురు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# పాలకులు ఉంటేనే పరిపాలన బాగుంటుంది..

**-గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి**
**-జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పంచాయతీలకు పాలకులు ఉంటేనే బాగుంటుందని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) పి.ఆశాలత పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ గ్రామ పంచాయతీ పాలక వర్గం తొలి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో ఒక్క పంచాయతీ మినహా 576 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం నుంచి కొత్త పాలకవర్గాలు పాలన ప్రారంభమవుతుందని అన్నారు. కొత్త పాలకవర్గాలు పంచాయతీ రాజ్ చట్టం ను అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నూతన సర్పంచ్ లు నిస్వార్థంగా పని చేయాలని సూచించారు. సచివాలయం తరహాలోనే పాలన ఆదర్శంగా సాగాలని సూచించారు. ప్రతీ పని కి పంచాయతీ తీర్మానాలు తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే కాకుండా పన్నులు చాలా అవసరం అన్నారు. అందుకే జిల్లాలో పన్నుల వసూళ్ల కు ప్రత్యేక కార్యచరణను రూపోందించనున్నట్లు తెలిపారు. పంచాయతీ లలో పని చేసే మల్టీఫర్పస్ వర్కర్స్ విషయంలో పాలకులు ఇష్టం లేని వారిని తొలిగించే చర్యలకు పాల్పడుతున్నారనే ప్రచారం ను ఖండించారు. అలాంటి ఏమీఉండవని, మల్టీఫర్పస్ వర్కర్స్ తో సమన్వయం చేసి పనులు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని నూతన పాలకవర్గాలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, సర్పంచ్ కట్టెకోల నాగార్జున్, ఉప సర్పంచ్ స్వాతి, వార్డు సభ్యులు చింతలపాటి భాస్కరరావు, మణెమ్మ, సర్వేష్, గండారపు ఉపేంద్రమ్మ, కట్టెకోల పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** గ్రామ పంచాయితీలలో నూతనంగా కొలువు దీరిన పాలక వర్గాలు రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆకాంక్షించారు. మండల పరిధి చంద్రాలగూడెం, బంజర, ఉల్వనూరు, కిన్నెరసాని, పాత సూరారం, కొత్త సూరారం, పాండురంగాపురం తండా, తదితర 17 గ్రామ పంచాయితీల సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ సంధర్భంగా నూతనంగా బాద్యతలను చేపట్టిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సబ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం కొత్వాల మాట్లాడుతూ నూతన పంచాయితీ పాలక వర్గాలు అవినీతికి తావులేకుండా అభివృద్ధికి పాటుపడాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభ్వుం గ్రామాల అభివృద్ధి కట్టుబడి ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పాలక వర్గాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసీలు ఎర్రంశెట్టి ముత్తయ్య, బరపటి



వాసుదేవరావు, మాజీ ఎంపిపి వర్స నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం వెంకన్నగౌడ్, నాయకులు మధుసూధనరావు, ఉండేటి శాంతివర్ధన్, వెంకటేశ్వర్లు, కట్టా సోమయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పంచాయతీ పాలక వర్గాలకు సన్మానం

**- అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందించాలి**




**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాగాద్వేషాలకు అతీతంగా అర్హులైన పేదలకు అందించే విధంగా కృషి చేయాలని పాండురంగాపురం మాస్టర్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ జి. రాజు ఆకాంక్షించారు. పాండురంగాపురం తండా, ఇల్లందులపాడు, తవిశలగూడెం సూరారం గ్రామ పంచాయితీలకు చెందిన సర్పంచ్‌లు అజ్మీరా రుక్మ, జి. రమేష్, లక్ష్మి, మహేశ్వరి, ఉప సర్పంచ్‌లు మార్గం అంకయ్య, ఇట్టబోయిన రాజశేఖర్, వినోద్, కోరాకుల సరిత, వార్డు సబ్యులను బొకేలు ఇచ్చి శాలువాలతో పాఠశాలలో సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం రాజు మాట్లాడుతూ నూతన పంచాయితీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగించి ఇతరులు ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు సమీర, రేచల్, చైతన్య, శిరీశ, లక్ష్మి, కవిత, అరుణ, రవళి, గీత, వంశి, శ్రావణి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపురం, కుర్నపల్లి సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/చర్ల :** చర్ల మండల పరిధిలోని తిప్పాపురం, కుర్నపల్లి గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సోవవారంప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆయా పంచాయితీ కార్యాలయాల్లో నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. తిప్పాపురంలో ప్రమాణ స్వీకారం అనంతరం విజయోత్సవాలు జరిపారు. గ్రామంలో సర్పంచ్ నూపా సునీత, ఉప సర్పంచ్ కల్లూరి సీతారాములు వార్డు సభ్యులు కలియ తిరుగుతూ సందడి చేసారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, సహాయ కార్యదర్శులు



కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు నూపా తిరుపతిరావు, నూపా మోతీరు, మిడియం లక్ష్మయ్య, నూపా, రాము, దబ్బా శంకర్, భుజంగ రావు, వెంకటరావు, వెంకట్ లక్ష్మయ్య, హరిబాబు, కన్నారావు, మురళీ సూరిబాబు, భద్రమ్మ, శ్యామల లక్ష్మయ్య, మడకం రాజశేఖర్, రమేష్, మంగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/వైరా:** ఏసుక్రీస్తు జననం ఈ లోకానికి వెలుగును నింపిందని, ఏసుక్రీస్తు ప్రతి హృదయాల్లో జన్మించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. సోమవారం వైరాలోని ఆర్‌సిఎం చర్చి రోడ్డులో నేత్ర ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో 16వ సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవుడి పాపాలను తొలగించుటకై యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ,శాంతి మార్గంలో అందరూ పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా విచారణ గురువులు మాదాసు రాజు, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, ఐక్యవేదిక నాయకులు పూర్ణకంటి రామారావు, మోటపోతుల జోజి,కాంగ్రేస్ నాయకులురాము, అశోక్, మహేష్, బీక్యా పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన మొండికట్ట సర్పంచ్ సంధ్య

**- సాదరంగా ఆహ్వానించిన ఎంఎల్ఏ కూనంనేని**



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి సత్యనారాయణపురం (మొండికట్ట ) గ్రామ పంచాయితీ సర్పంచ్ జర్పుల సంధ్య భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. వీరితో పాటుగా పలువురు యువకులు ఎర్రజెండా కప్పుకొన్నారు. వీరికి ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా కూనంనేని మాట్లాడుతూ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట దేవేందర్, దండుగుల సురేష్, పసుల భాస్కర్, ఓర్సు సారయ్య, చిల్ల క్రిష్ణ, వెంకటముత్యం, రాపోలూ చిన రాములు, దండుగుల సమ్మయ్య, సంపంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేగొమ్మ సర్పంచ్‌గా ప్రమాణం



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని చేగొమ్మ గ్రామ సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ప్రభుత్వ అధికారులు దిగ్విజయంగా నిర్వహించారు. చేగొమ్మ గ్రామ సర్పంచ్ ఎన్నికలలో ఇరువురు అభ్యర్థులకు సమానమైన ఓటింగ్ రావడంతో ఎన్నిక జరిగిన రోజు అర్ధ రాత్రి వరకు ఉత్కంఠత ఏర్పడింది. ఈ క్రమంలో అధికార పక్షానికి చెందిన వారు ప్రభుత్వ అధికారులపై బెదిరింపులు చేసిన పరిస్థితి నెలకొన్నప్పటికీ ఎన్నికల అధికారి పారదర్శకంగా ఎన్నికను నిర్వహించి ఏ పార్టీల వైపు కొమ్ముకాయకుండా నిజాయితీగా ఉన్నట్లుగా ఇరువురి అభ్యర్థుల సమక్షంలో టాస్ వేసి సర్పంచి ఎన్నికను నిర్ణయించడంతో ఇద్దరు అభ్యర్థుల్లో బత్తుల వీరస్వామి అనే వ్యక్తికి సర్పంచ్ పదవి వరించింది. ఆర్ఓ వెంటనే అతనికి నియామక పత్రాన్ని అందించడంతో సర్పంచ్ పదవి పదవికి ఎన్నికకు తెరదించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో మళ్లీ గ్రామ సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవంను ప్రభుత్వ అధికారులు ముందుగా నిర్ణయించిన బత్తుల వీరస్వామికే ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ సర్పంచి పదవి ప్రమాణస్వీకారోత్సవాన్ని చేయించడంతో చేగొమ్మ గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవం దిగ్విజయంగా జరిగినట్లయింది. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచి, వార్డు సభ్యులందరికీ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా గ్రామంలో అనేక మంది ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొలువుదీరిన పాలకవర్గాలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలవర్గాలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణాస్వీకారం లో పాల్గొన్నారు. బోదుల బండ లో జరిగిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణాస్వీకారంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పాల్గొన్నారు. సభ్యులతో ప్రమాణం చేయించారు. ఆయా పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, పలు చోట్ల పంచాయతీ కార్యదర్శులు సభ్యులతో ప్రమాణాస్వీకారం చేయించారు. కోనాయిగూడెం పంచాయతీ ప్రమాణాస్వీకారం కు కాంగ్రెస్ కు చెందిన వార్డు సభ్యులు గైర్వజరయ్యారు. ఆయా గ్రామాలలో జరిగిన పంచాయతీ ప్రమాణాస్వీకారంలో సంబురాలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ పాలకవర్గాల తొలి సమావేశం ను నిర్వహించారు.

# తొలి రోజే పాలన ప్రారంభం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని పలువురు నూతన సర్పంచ్ లు తొలి రోజే పాలన ను ప్రారంభించారు. సోమవారం నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన వెంటనే పాలన ను ప్రారంభించారు. మండలంలోని మంగాపురతండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి తొలి సంతకం అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుంది. టీచర్లు రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మెరుగైన విద్య ను అందించేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ను మరింత పెంచాలని సూచించారు. అదే విధంగా అజయ్ తండా లో సర్పంచ్ తేజావత్ శివాజీ నట్టల నివారణ కార్యక్రమం ను ప్రారంభించారు. అనంతరం వీధులలో పర్యటించి ప్రజలను సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పలువురు సర్పంచ్ లు పాలన ను తొలి రోజు నుంచే ప్రారంభించారు.

# విపత్తులపై మాక్‌డ్రిల్ అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని రాంలీల ఫంక్షన్‌హాల్‌లో విపత్తులపై అన్ని శాఖలతో మాక్‌డ్రిల్‌పై అవగాహణ సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో కొనసాగింది. ఈ సందర్భంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, వరదలతో పాటు ఇతర ముప్పులు ద్వారా పునరావస కేంద్రాలకు వచ్చిన బాధితులకు అందించే సహాయ చర్యలను డెమో రూపంలో చూపించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ పిల్లి రాంప్రసాద్ బిపి చెక్ చేపించుకోవడంతో పాటు పలు స్టాల్స్‌లో ఉన్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుతశాఖ ఏడీ రామకృష్ణ, ఏఈ జిల్లా ప్రభాకర్‌రావు, ఆయా శాఖల అధికారులు,వైద్యులు, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలన వ్యవహారాలపై అధికారులు దృష్టి సారించాలి

**-సంక్రాంతి నాటికి వెయ్యి ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి**
**-జిల్లా అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పంచాయతీ ఎన్నికలు ముగిసినందున పాలన వ్యవహారాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికలను నిబద్ధతతో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో మండల ప్రత్యేకాధికారులుగా కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్‌గా జిల్లా అధికారులు తనిఖీ చేయాలని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి శాఖలో సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాన్నారు. ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా మధిర ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగేలా చూడాలన్నారు. కల్లూరు, సత్తుపల్లి ఆసుపత్రులను త్వరలో ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. హౌజింగ్ శాఖ మంత్రివర్యులు ఖమ్మంజిల్లా నుంచే ఉన్నారని రాష్ట్రంలో ప్రథమంగా మన జిల్లా పరిధిలో కనీసం వెయ్యి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి సంక్రాంతి నాటికి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం అందించి మాకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర రైల్వే మూడవ్ లైన్ భూనిర్వాసితుల పరిహారంలో తమకు అన్యాయం జరిగిందని ఓ బాధిత కుటుంబం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో తమకు న్యాయం చేయండి అని జిల్లా కలెక్టర్‌కు దురిశెట్టి అనుదీప్‌కు వినతిపత్రం అందించారు. మధిర పట్టణానికి చెందిన బిల్లకంటి నాగేశ్వరరావుకు రావాల్సిన నష్టపరిహారం సంబంధిత అధికారులు అందించలేదని, రైల్వే మూడ్ లైన్ భూసేకరణలో రాయల్‌లాడ్జి బిల్డింగ్ శిథిలావస్థలో ఉన్నందున 189గజాల బిల్డింగ్‌కు రూ.68లక్షలు నష్టపరిహారం రాగా నలుగురు వాటాదారులుగా ఉన్న ఈ భవనంలో ముగ్గురికే ఇచ్చి మాకు అన్యాయం చేశారని, ఈ విషయమైన సంబంధిత అధికారులు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవటం లేదని వినతిలో బాధితులు బిల్లకంటి లక్ష్మీ, బిల్లకంటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మాకు రాయల్ లాడ్జి భవనంలో రెండు గదుల ప్రభుత్వ రిజిస్ట్రేషన్ అనుమతి ఉండి గత కొన్ని సంవత్సరాలుగా ఇంటి పన్నును చెల్లిస్తున్నామని తెలిపారు. కాని రైల్వే మూడవ లైన్ భూ నిర్వాసితుల్లో రావాల్సిన పరిహారంలో మాకు అందలేదని, బిల్డింగ్‌ను కూల్చివేయాలని నోటీసులు అందించారని ఆవేదన చెందుతూ కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.

# ప్రజలకు సుపరిపాలన అందించాలి

**-సర్పంచ్ బాధ్యతల స్వీకరణలో పాల్గొన్న జెడ్పి సిఈవో**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జెడ్పి సిఈవో దీక్షారైనా తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జెడ్పి సిఈవో దీక్షారైనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గాజుల కృష్ణారావు తో పాటు పాలక వర్గ సభ్యులను జెడ్పిసిఈవో అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించాలన్నారు. అనంతరం జరిగిన అభినందన సభలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొని సర్పంచ్ గాజుల కృష్ణారావు తో పాటు పాలక వర్గ సభ్యులను సన్మానించి అభినందించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక వర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, మద్దినేని వెంకటరమణ, బోయన వెంకటనర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ గాజుల కృష్ణారావు గ్రామంలో ఆరు లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.

# పిండిప్రోలును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దండి







**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** పిండిప్రోలు గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని శాసనమండలి సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్ తెలిపారు. సోమవారం పిండిప్రోలు గ్రామ పంచాయతీ పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాతా మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారీ జనసందోహం నడుమ ఉదయం 10 గంటలకు సర్పంచ్ కామండ్ల సువార్త , ఉపసర్పంచ్ చామకూరి రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను గుర్తించి తక్షణం పరిష్కరించేవిధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎస్‌కె సిలార్, సిపిఎం నాయకులు కొమ్ము శ్రీను, బిఆర్ఎస్ నాయకులు పరికిపల్లి చంద్రశేఖర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**సుబ్లేడులో :**

సుబ్లేడు గ్రామ సర్పంచ్ బత్తుల స్వాతి సుమన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఏ విశ్వాసంతో గెలిపించారో ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పరిపాలన సాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇజ్రాయిల్, సుమన్‌రెడ్డి, బత్తుల వెంకటనారాయణ, సుందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**రాజారాంలో :**

రాజారాం పంచాయతీ పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మందుల అరుణ, ఉప సర్పంచ్ మందుల సంధ్య , పాలక వర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజాభిమానాన్ని చూరగోనే రీతిలో పరిపాలన సాగించాలని గ్రామ సమస్యల పరిష్కారానికి, గ్రామంలో శాంతిభద్రతలను కాపాడాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీ పాలక వర్గం వ్యవహరించాలని కోరారు.

# నేడు జిల్లాలో భట్టి పర్యటన



**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 7.30కు బయలుదేరి ఖమ్మం చేరుకుంటారు. అక్కడి నుంచి తల్లాడ మండలం పినపాక చేరుకుని పినపాక, అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల గ్రామంలో నిర్మించే విద్యుత్ సబ్ స్టేషన్లకు ఆయన శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి సత్తుపల్లి చేరుకుని సింగరేణి కాలరీస్ కంపెనీ జిఎం ఆఫీస్‌ను ప్రారంభిస్తారు. జలగం వెంగళరావు ఉపరితల బొగ్గుగనిని సందర్శిస్తారు. ఖమ్మం చేరుకుని ఖమ్మంలో బస చేస్తారు.

# కబ్జాలను నిలువరించండి : సలాం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 58వ డివిజన్ దానవాయిగూడెం పార్కు నుండి మున్నేరు వరకు గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని మరి కొందరు ఇష్టానుసారంగా మట్టిని తవ్వి తరలిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం ఆరోపించారు. సిపిఐ ప్రతినిధి బృందం కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను పరిశీలించింది. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ భూ కబ్జాలపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కబ్జా రాయుళ్ల నుంచి కాపాడాలని సలాం డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రభుత్వ భూముల్లో పేదల చేత గుడిసెలు వేయిస్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు నిలువ నీడలేని సామాన్యులు తలదాచుకునేందుకు గుడిసె వేస్తేనే ఉరుకులు పరుగుల మీద తొలగిస్తారని కాని కోట్లకు పడగలెత్తిన వారు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కనీస చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. బృందంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, సిపిఐ నగర సమితి నాయకులు నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, ఎస్‌కె చానా, ముజమిల్, దుర్గానాథ్, రెహ్మాన్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలే ఎజెండాగా పనిచేస్తా

**-నేరడ ప్రజల రుణం తీర్చుకుంటా : సర్పంచ్ నేతాజీ**



**ప్రజాపక్షం/ చింతకాని :** ప్రజా సమస్యలే ఎజెండాగా పనిచేస్తూ నేరడ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని నేరడ నూతన సర్పంచ్ దూసరి నేతాజీ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్ నూతన పాలక వర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నేతాజీ మాట్లాడుతూ నేరడ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి శక్తివంచన లేకుండా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, సిపిఐ శాసనసభ పక్షనేత కూనంనేని సాంబశివరావు ల సహకారంతో ప్రత్యేక నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో మండలంలో అగ్రగామిగా నిలబెట్టడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు మంకెన నాగేశ్వరరావు, మేడ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్సైలుగా పదోన్నతి



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో హెడ్‌కానిస్టేబుల్స్ గా పనిచేస్తున్న పది మందికి ఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తు సోమవారం ఆశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు కమిషనరేట్‌లో పదోన్నతి పొందిన వారికి పోలీసు కమిషనర్ సునిల్‌దత్ చిహ్నాన్ని అలంకరించి అభి నందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి మరింత బాధ్యతలను పెంచుతుందన్నారు. విధి నిర్వహణలో అకింతబావంతో పనిచేసి ప్రజలు, అధికారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఏడుగురు, ఖమ్మం జిల్లాకు ఒకరు, మహబూబాబాద్ జిల్లాకు ఇద్దరు బదిలీపై వెళ్లనున్నట్లు సిపి తెలిపారు. పదోన్నతి పొందిన వారిలో డి. వెంకటసుబ్బారావు, ఎన్ అప్పారావు, జె పాపారావు, ఎంఎస్ వెంకటసుబ్బారావు, బి వెంకన్న, కె అంజంరాజు, బి వెంకటేశ్వరరావు, ఎండి హానీఫ్, టిఎస్ రామానుజాచారి, డి వెంకటేశ్వర్లు ఉన్నారు.

# క్రీడా పోటీల్లో సత్తా చాటిన ఎస్‌బిఐటి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో పలు విభాగాల్లో తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ సోమవారం తెలిపారు. ఈనెల 19, 20 తేదీల్లో కొత్తగూడెంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ చూపి సత్తా చాటారని గెలుపొందిన విజేతలు జనవరి నెలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కబడ్డీ పోటీలో తమ కళాశాల జట్టు తృతీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి, వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య లు తెలిపారు. విజేతలను ఛైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి, వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, డి. నాగరాజు, డిప్లొమా ఇంచార్జి ఎండి జహీరుద్దీన్ తదితరులు అభినందించారు.